# జన హోరు.. కారుదే జోరు

వికారాబాద్ జిల్లాలోని పరిగి, తాండూరుతో పాటు కొడంగల్ నియోజకవర్గంలోని కోస్గిలో నిర్వహించిన ప్రజా ఆశీర్వాద సభలు జనసంద్రమయ్యాయి. వేలాదిగా పోటెత్తిన పార్టీ శ్రేణులు, స్వచ్ఛందంగా తరలివచ్చిన ప్రజలతో సభలు జరిగిన ప్రాంతాల్లో పండుగ వాతావరణం నెలకొన్నది. గులాబీ జెండాలు, కటౌట్లు, ఫ్లెక్సీలతో ఆ ప్రాంతాలు గులాబీ వనాలుగా మారాయి. మూడు సభల్లోనూ సీఎం కేసీఆర్ ప్రసంగించినంత సేపు జనం శ్రద్ధగా విన్నారు. మధ్యమధ్యలో కేరింతలు, ఈలలు, నినాదాలతో సభా ప్రాంగణాలు దద్దరిల్లాయి. జై కేసీఆర్.. జైజై బీఆర్ఎస్.. కారుగుర్తుకే మన ఓటు.. అన్న నినాదాలు మిన్నంటాయి. 'గులాబీల జెండలమ్మ' పాటకు మహిళలు చేసిన నృత్యాలు పార్టీ శ్రేణుల్లో నూతనోత్తేజం నింపిది. కళాకారుల ఆటపాటలు అలరించాయి.








పరిగి సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, పక్కన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి మహేశ్‌రెడ్డి



తాండూరు సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, పక్కన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రోహిత్‌రెడ్డి







కోస్గి సభలో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్, పక్కన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి నరేందర్‌రెడ్డి


కోస్గిలో మహిళ ఆనందం


కోస్గిలో..(కొడంగల్ నియోజకవర్గం


పరిగిలో..


తాండూరులో గులాబీ జెండలమ్మ.. పాటకు డ్యాన్స్ చేస్తున్న మహిళలు


కోస్గిలో..

తాండూరు సభకు హాజరైన జనం



